నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 01 ఫిబ్రవరి 2025 పేజీలు 8





# వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

- నగరంలోని వాసవీ మాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి టిజి.వెంకటేష్ దంపతులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్యుల కులదేవత వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని కర్నూలు నగరంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయాల్లో నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడాన్ని ఆర్య వైశ్యులు ఆహ్వానించారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమాలు, కుంకుమార్చనలు లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. కర్నూలు నగరంలోని పెద్దమ్మవారిశాల, చిన్నమ్మవారిశాల,గీతామందిరం, కల్లూరు అమ్మవారిశాలలో మిగతా 2లో



ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న టిజి.వెంకటేష్ దంపతులు

## ఏపీలో వాట్సప్ గవర్నెన్స్
# ప్రపంచానికే రోల్‌మోడల్

- ఈ-సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ
- వాట్సాప్ గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి
- రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్




మంత్రి ఎన్‌ఎండీ .ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్‌గా మారుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ అన్నారు.రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు,మంత్రి మిగతా 2లో

- డిఎల్‌పిఓ విచారణలో బహిర్గతం
- పిజిఆర్ఎస్ ఫిర్యాదు పై విచారణకు ఆదేశించిన డిపిఓ
- 14-15 ఆర్థిక సంఘం నిధుల అక్రమాల ఖరీదు రూ.71 లక్షలు
- ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు-సర్పంచు పై డిఎల్‌పిఓ నివేదిక
- గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండా నిధులు డ్రా
- తీర్మానాల పై సమర్పించి బిల్లుల్లో దొంగ బిల్లులు
- డిపిఓకు చేరిన విచారణ నివేదిక

## రుద్రవరం మేజర్ పంచాయతీలో
# రూ.1.82 కోట్ల నిధుల దుర్వినియోగం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని రుద్రవరం గ్రామ పంచాయతీలో భారీగా నిధుల దుర్వినియోగం బయటపడింది. గత వైసీపీ ప్రభుత్వ హయంలో గ్రామ పంచాయతీ నిధులతో పాటు 14 మరియు 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో అక్రమాలు వెలుగుచూశాయి. ఒక్క ఫిర్యాదుతో గ్రామ పంచాయితీకి మంజూరైన నిధుల వినియోగంలో రూ. 1.82 కోట్ల అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. గ్రామ పంచాయతీ తీర్మాణాలు లేకుండా నిధులను వినియోగించడం ఒక వంతు అయితే.. తీర్మానాలపై చేసిన పనులకు సమర్పించి బిల్లుల్లో దొంగ బిల్లులు బయటపడ్డాయి. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14వ మరియు 15వ ఆర్థిక సంఘం నిధుల్లో పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం అయినట్లు గుర్తించారు. మిగతా 2లో



విచారణ అధికారి డీపీవో సమర్పించిన నివేదిక




రుద్రవరం గ్రామ సచివాలయం

## పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి
# సహకారం అందించండి

- మంత్రి సత్యాకుమార్ ను కోరిన పత్తికొండ భాజపా కో కన్వీనర్ గోవర్ధన్



మంత్రి సత్యకుమార్‌తో గోవర్ధన్

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను పత్తికొండ బిజెపి తాలూకా కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు కోరారు. శుక్రవారం పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ప్రత్యేకంగా మిగతా 2లో

## శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం
# 2.59 కోట్లు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు.గత 22 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకల్లో రూ. 2,59,68,400 నగదు తోపాటు 64 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారం,3కేజీల 170 గ్రాముల వెండి లభించాయి.అలాగే యుఎస్ఏ డాలర్లు 590, చైనా యువాన్స్ 100,సౌదీ అరేబియా రియాల్స్ 5,కువైట్‌దినార్స్2,కెనడా డాలర్లు 10, యూఏఈ దిర్హామ్సు 1090, సింగపూర్ డాలర్లు 14,ఖత్తారు రియాల్స్ 1,యూరోస్ 5, మలేషియా రింగిట్స్ 23, మిగతా 6లో

## నిర్మాణ పనులను
# వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- గురుకుల పాఠశాల ఫిబ్రవరి చివరికి పూర్తి
- పది,ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శుక్రవారం బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను, మిగతా 2లో



అధికారులతో మాట్లాడుతున్న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

# భూములు ఇచ్చిన రైతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించండి




**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** పెన్నా అదాని సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు కోసం భూములు కోల్పోయిన ఉమ్మాయపల్లె, తాండా గ్రామ రైతుల ఆధ్వర్యంలో పెన్నా మైన్స్ దగ్గర శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ వస్తే భూములు కల్పోయిన కుటుంబాలకు ఉద్యోగాలు వస్తాయన్న ఉద్దేశంతో ఉమ్మాయిపల్లె, తండాకు చెందిన రైతుల భూములు కొనుగోలు చేశారు. ఉమ్మాయిపల్లె గ్రామాలకు చెందిన రైతులు భూములు కోల్పోవడంతో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఆదాని గ్రూప్ యాజమాన్యం తమ గోడును విని భూములు కోల్పోయిన వారి కుటుంబాలలో చదువుకున్న వారి పిల్లలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సిమెంట్ పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు ధర్నా చేస్తున్న వారిని విరమించాలని ఉమ్మాయిపల్లె, ఉమ్మాయిపల్లె తాండా గ్రామస్థులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీన గ్రామంలో చదువుకున్న వారిని వివరాలు తీసుకొని సిమెంట్ ప్యాక్టరరీ యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ఉమ్మాయిపల్లె సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి, నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మన్ నాయక్, రామ్మోహన్ నాయక్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదల నివాసంలో మౌళిక సదుపాయాలు కల్పించాలి



సర్పంచ్, ఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఐ నాయకులు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పేదలు నివాసముంటున్న కాలనీలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ప్రతినిధి బృందం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్భంధించి మేజర్ గ్రామ పంచాయతీ ఇంచార్జ్ ఈఓ నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలక్రితం సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆది నారాయణ రెడ్డి నగర్, పార్వతి కొండ కొట్టాల కాలనీ, దిద్ది చేను కొట్టాల కాలనీలలో కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. పేదల కాలనీలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, సురేంద్ర కుమార్, తిమ్మయ్య, కృష్ణయ్య, ప్రజాసంఘాల నాయకులు నెట్టికంఠయ్య, రంగన్న, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం ఊట ధ్వంసం



బెల్లం ఊట ధ్వంసం చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిన్‌టెండ్ రాముడు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా టాస్క్‌ఫోర్స్ లక్ష్మన్‌దాస్, సి.ఐ రూఫ్ సింగ్, బి.సి ఓబులేసు, క్రిష్ణయ్య, నాగరాజు, రవికుమార్, తదితరులు అవుకు మండలంలోని కొండమనాయునిపల్లె ఏరియాలో 2400లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎ.ఈ.ఎస్ రాముడు మాట్లాడుతూ నాటుసారా తయారు చేసిన రవాణా చేసినా అక్రమ మద్యం అమ్మినా చట్టరిత్యా నేరమని వారిపై చట్టరిత్యా కేసులు పెడతామని హెచ్చరించారు.

# శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి పల్లకీ సేవ



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి పల్లకి సేవను నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారంనాడు వైభవంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారంనాడు అమ్మవారి పల్లకి సేవను నిర్వహించడం ఆనవాయితి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో అలంకరించి వేద మంత్రోచ్ఛర నడుమ పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు ఆలయ నిర్వహణ అధికారిని కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు క్రీడారంగాన్ని నిర్వీర్యం చేశారు – శాప్ ఛైర్మెన్ రవి నాయుడు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గత వైసీపీ పాలకులు క్రీడారంగాన్ని నిర్వీర్యం చేస్తూ మౌళిక వసతులు కల్పించకుండా సరైన శిక్షణ అందించకుండా క్రీడాకారులను ఇబ్బందులకు గురి చేస్తూ క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేశారని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. శుక్రవారం జిల్లాల పర్యటనలో భాగంగా ఆయన నంద్యాల జిల్లాకు విచ్చేశారు. టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌తో కలిసి స్పోర్ట్స్ అకాడమిని సందర్శించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. నంద్యాలలో ప్రతిభ కల క్రీడాకారులకు కొదువలేదని, సరైన ప్రొత్సాహం లభిస్తే అంతర్జాతీయ పతకాలు తెచ్చే సత్తా క్రీడాకారులకు ఉందని అన్నారు. క్రీడాకారుల కోసం క్రీడా సామాగ్రి, స్టేడియం మరమ్మత్తులు, మౌళిక సదుపాయాల కల్పన, ప్రతిభ కల క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని ఫిరోజ్ కోరారని అన్నారు. త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రీడాధికారులు, సిబ్బంది, కోచ్‌లు, ట్రైనర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కంపమళ్ళలో ఉచిత వైద్య శిబిరం



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని కంపమళ్ళ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ కృష్ణకుమార్, సిబ్బంది నిర్వహించిన క్యాంపులో పలు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇందులో సాదారణ కేసులు 47, గొర్రెలు, మేకలు నట్టల నివారణ 87, బాక్స్ టీకా 55, యద సూదులు ఒకటి, గర్భనిర్ధారణ కేసులు 12, తదితర పశువులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకుమార్ మాట్లాడుతూ పాడి పశువుల పట్ల రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని పత్తి విత్తన శుద్ధి కేంద్రాలను నంద్యాల వ్యవసాయాధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో భవ్యసీడ్స్, భారతి, ఆర్‌కే ఆగ్రో ఇండస్ట్రీస్‌లలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు , వ్యవసాయాధికారులు తనిఖీలు చేశారు. విజిలెన్స్ సీఐ పవన్‌కిషోర్, విజిలెన్స్ వ్యవసాయాధికారి విశ్వనాథ్, ఏడీఏ రాజశేఖర్‌లు తనిఖీలు నిర్వహించారు. హెచ్‌టీ కాటన్ టెస్ట్‌లు నిర్వహించారు. ప్రతి విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు విత్తన చట్టానికి లోబడి పని చేయాలని వారు సూచించారు. అతిక్రమిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే శుద్ధి చేయాలని సూచించారు.

# విద్యార్థులు కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలి : ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో స్టార్ట్ అప్, క్రియేటివిటీ, ఇన్నోవేషన్, బ్రెయిన్ స్టార్మింగ్ ఎట్ వర్క్‌ప్లేస్ అనే అంశం పై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎంవి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈకార్యక్రమానికి డీజీఎం ఉమామ హేశ్వరరావు, డాక్టర్ సౌమ్యలు పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. పరిశోధనాత్మక దృక్పథం, నూతన ఆవిష్కరణలు పరిశ్రమలో ముందంజలో ఉండేందుకు అవసరమని పేర్కొన్నారు. సృజనాత్మకత, ఆవిష్కరణల వల్ల ఇంజనీరింగ్, బిజినెస్ రంగాలత్లో సంచలన మార్పులను ఎలా తీసుకుని రావాలో వివరించారు. నూతన ఆలోచనల అభివృద్ధికి అవసరమైన ఆలోచనలు, తదితర వాటిని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు సాంకేతికతతో పాటు సృతజాత్మక ఆలోచనా విధానం కలగడం అవసరమని యువతకు గొప్ప ప్రేరణగా ఉంటాయన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు.

# పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేల్పనూరు గ్రామ పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో వెంకటరమణ శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన పీహెచ్‌సీ అటెండెన్స్ రిజిస్ట్రర్, మూవ్‌మెంట్ రిజిస్ట్రర్, ఓపీ రిజిస్ట్రర్, కోల్డ్‌చైన్ రిజిస్ట్రర్‌లను పరిశీలించిపీహెచ్‌సీ పనితీరును ప్రశంసించారు. ఆయన ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతూ డెలివరీస్‌ను ఇంప్రూ చేయాలని, హెచ్‌ఎల్‌పీడీసీ సర్వే, ఎల్‌సీడీసీడీ సర్వే, ఆర్‌బీ ఎస్‌కే, డ్రైడే, ఫ్రైడే, పీఎంజేవై కార్డుపై అన్ని వివరాలను అడిగి విషయంలపై ఆరా తీశారు. డాక్టర్ ప్రణీత్, ఎన్‌పీహెచ్‌ఈవో శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నిషియన్ శ్యామ్, స్టార్ నర్స్ అనిత, ఎన్‌పీహెచ్‌ఏ రామాంజనేయులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ఉత్తర్వులు హర్షణీయం

**– రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి**



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులో హైకోర్టు బెంచీ ఏర్పాటు దిశ గా మౌళిక వసతుల కల్పన కొరకు, హైకోర్టు శాశ్వత భవనాల భూమి ఏర్పా టు కొరకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంపై సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బెంచీ ఏర్పాటు కార్యాచరణ పట్ల సీఎం చంద్రబాబు, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే విద్యుత్ నియంత్రణ మండలి, జాతీయ లా యూనివర్సిటీలను కర్నూలులోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబుకు ఆయన విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా రాయలసీమ ప్రాజెక్టుల కొరకు కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయంను కర్నూలులోనే ఏర్పాటు చేసి రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి




కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రన్సిపాల్,అధ్యాపకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** విద్యార్థులు చక్కగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కళాశాల ప్రన్సిపాల్ ప్రవీణ,అధ్యాపకులు,వక్తులు అన్నారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరస్వతి పూజా,అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులతో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా కళాశాల ఆవరణలో ఉన్న సరస్వతి మాతకు పూజలు చేశారు.జ్యోతి ప్రజ్వాలను గావించి కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులు ఆట పాటలు,చదువుకున్న విధానం..తీపి గుర్తులు గురించి కార్యక్రమంలో చెప్పుకున్నారు.క్రిడా పోటిల్లో గెలుపోందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్బంగా ప్రన్సిపాల్,అధ్యాపకులు మాట్లాడుతు మార్చి నెలలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను చక్కగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గోన్నారు.

# జగన్ ఆర్థో ఆసుపత్రి నూతన కార్యాలయం ప్రారంభం



జగన్ ఆర్థో ఆసుపత్రిని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి బీసీ, ఎమ్మెల్యే బుడ్డా, ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణం లోని పద్మావతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ ఆర్థో ఆసుపత్రి ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు ఆసుపత్రి యాజమాన్యం సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఫిరోజులు మాట్లాడుతూ గతంలో కీలకమైన ఆర్థోపెడిక్ సర్జరీలకు మెరుగైన చికిత్స కోసం సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, చెన్నై, బెంగళూరువంటి ప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేదని ఇప్పుడు నంద్యాల జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆర్థోపెడిక్ సేవలు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి జగన్ ఆర్థో యాజమాన్యం జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు

## మల్లన్న సేవలో హీరోయిన్ మీనాక్షి చౌదరి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను 'సంక్రాంతికి వస్తున్నాం'మూవీ హీరోయిన్ మీ నాక్షి చౌదరి శుక్రవారం దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనం లో స్వామి అమ్మవార్లకు విశేష పూజలు చేశారు. మల్లన్న ఆశీర్వాదాలతో సినిమాకు మంచి ఆదరణ లభించిందని ఆమె తెలిపారు. సినిమా సుమారు రూ.300 కోట్ల మేర వసూలు చేసినట్లు పేర్కొన్నారు.గుంటూరు కారం,కిలాడి తదితర చిత్రాల్లో ఆమె నటించారు.

# వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



మాట్లాడుతున్న కౌన్సిలర్ లలిత మధుసుదన్ శర్మ



అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్

- రూ.1.58లక్షల అభివృద్ధి పనులకు ఆమోదం...
- బిజెపి కౌన్సిలర్ అయినందునే పనులను అడ్డుకుంటున్నారు...

**ఆదోని, మేజర్ న్యూస్ :** మున్సిపల్ సమావేశం బిజెపి వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాడి వేడిగా కొనసాగింది. శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ శాంతమ్మ అధ్యక్షతన వహించారు. సభ ప్రారంభం కాగానే ఛైర్‌పర్సన్ మున్సివర్కర్‌గా పని చేస్తున్న కొందరు., వారికి బదులుగా వేరేవారిని పనిచేస్తు, బయట దర్జాగా తిరుగుతున్నారని అధికారులకు సూచించారు. అలాంటి వారిపై వెంటనే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 35వ వార్డు కౌన్సిలర్ లలిత మధుసూదన్ శర్మ బిజెపి కౌన్సిలర్ అయినందుకు వార్డులో జరగాల్సిన వర్కులను వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారన్నారు. ఐదునెలలుగా కౌన్సిల్ సమావేశంలో వర్కులు పాస్ అయినప్పటికీ పనులు చేయకపోవడంపై అంతర్యమేమని అధికారులను నిలదీశారు. సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు మెజార్టీగా ఉన్నందుకా...! పనులకు అడ్డుపడుతున్నారా... దీనిపై మేము ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత మాపై లేదా అంటూ అధ్యక్షులను ప్రశ్నించారు. కొందరి కౌన్సిలర్లలాగా నేను డబ్బులు ఇచ్చి ఏకగ్రీవంతో సభకు రాలేదు. ప్రజల ఓటు ద్వారా గెలుపొంది సభలో వచ్చానంటూ ప్రతిఘటించారు. ఇందుకు వైసీపీ కౌన్సిలర్లు బిజెపి పార్టీకివత్తాసు తీసుకొని మాట్లాడుతూ, తమరు ముందుగా వైసీపీ కౌన్సిలర్లా రాజీనామా చేసి బిజెపి తరపున గెలిచి సమావేశంలో మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం నుంచి వచ్చేనిధులు ఎమ్మెల్యే పార్థసారథి తీసుకొచ్చినట్టు కాదు... రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలకు యధావిధంగా నిధులు వస్తున్నాయన్న సంగతి కౌన్సిలర్లు గుర్తించాలన్నారు. ఆదోని ప్రజలు అధికార పార్టీ పరిపాలనను చూసి భయాందోళనకు గురవుతున్నారు. నిన్న మండిగిరి పరిధిలోని 6.501 ఎకరాలపొలం తప్పుడు రిజిస్ట్రేషన్, మొన్నటికి మొన్న పట్టణ నడిబొడ్డున ఏస్మేడికాలనీలోని ఫ్లాట్ అక్రమ రిజిస్ట్రేషన్ లాంటివి చూసి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై అధికారంలో ఉన్న నేతలు ప్రజలకు స్పష్టతను ఇచ్చి భరోసానివ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కౌన్సిలర్ బాలాజీ పుర పట్టణంలో అధికారులు సిసి కెమెరాలను తక్షణమే ఏర్పాటు చేసి యాక్సిడెంట్ దొంగతనం ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి సచివాలయంలో కనీస పరికరాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే సచివాలయానికి కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర అవసరమైన పరికరాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు మాట్లాడుతూ, అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించకుండా కౌన్సిల్ అజెండా తయారీకి ముందు అంశాలపై తమను సంప్రదించి ప్రణాళికతో సిద్ధం చేయాలన్నారు.

**షాపింగ్ కాంప్లెక్స్‌పై ఎమ్మెల్యే రావాలి**

రైతు బజార్లో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించిన తరువాతనే ప్రారంభించాలని కౌన్సిలర్లు పట్టుపట్టారు. గత సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంట్రాక్టర్ తీసుకున్న రాజేంద్రప్రసాద్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయకుండా డబ్బులు తీసుకొని గుడాయిస్తాడంటూ మాట్లాడిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నాణ్యత లోపం పనుల విధి విధానం పరిశీలించిన తరువాతనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అప్పటివరకు షాపింగ్ కాంప్లెక్స్ అంశాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాలని పట్టుపట్టారు. కౌన్సిలర్ సందీప్‌రెడ్డి బిజెపి కౌన్సిలర్ అయినందున ఒక్కవాడికి మూడు పనులను ఆమోదించాలనడం సరికాదన్నారు. అధికారులు కూడ ఒక్కరికే ఏకపక్షంగా పనులను చేయాలని ప్రయత్నిస్తే అది సరైన విధానం కాదని కౌన్సిలర్లందరూ సమానంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

## చాపిరేవుల గ్రామ బాధితులకు పరామర్శ : ఎమ్మెల్యే



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రమాదంలో గాయపడి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పరామర్శించి వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, గోవిందరెడ్డి, శివారెడ్డి, పీపీ మధుసూధన్‌రెడ్డి, శివనాగిరెడ్డి, సుబ్బన్న, మల్లేశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలకు మెరుగైన సేవలు



మాట్లాడుతున్న టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలకు మెరుగైన సేవలు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామంలో ఆయన మాట్లాడుతూ, దేశంలోనే మొట్ట మొదటిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రవేశపెడుతున్న సీఎం చంద్రబాబేనని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశలో ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ముందడుగు వేస్తున్నారన్నారు. 1995లో సీఎంగా ఉన్నప్పుడు ఈ గవర్నెన్స్‌ను 2025లో సీఎంగా ఉంటూ వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 161 సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. దేవాదాయ శాఖ బుకింగ్, ఫిర్యాదుల పరిశీలన, ఏపిఎస్ ఆర్టీసి, రెవిన్యూ, ఆరోగ్య, పోలీస్‌శాఖలు వంటి సేవలు వాట్సాప్‌లోనే చేసుకోవచ్చన్నారు. ముఖ్యంగా పౌర సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి దొరకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటి నుంచి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగే విధానానికి స్వస్తి పలకబోతున్నామని ఆయన తెలిపారు.

## దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మేజర్ గ్రామంలో దోమల నివారణకు సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ అధికారులు శుక్రవారం సాయంత్రం ఫాగింగ్ స్ప్రేను చేపట్టారు.గ్రామ కార్యదర్శి రాజశేఖర్,సర్పంచ్ తనయుడు పంపాపతి పర్యవేక్షణలో స్థానిక బస్టాండ్,ఇతర వీధులలో గ్రామ పంచాయితీ సిబ్బంది మోటార్ బైక్ మీద ఫాగింగ్ మిషన్ ఆన్ చేసి పొగ స్ప్రేను చేశారు.వీపరీతంగా ఏర్పడిన దోమల నివారణకు గ్రామంలోని వీధుల వారిగా ఫాగింగ్ స్ప్రేను చేస్తున్నట్లు చెప్పారు.

## భారతీయ సంస్కృతి అన్ని సంస్కృతులకు మాతృక



మాట్లాడుతున్న తితిదే దేవస్థానం కార్యానిర్వాహకులు మల్లు వెంకటరెడ్డి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ప్రపంచంలోని అన్ని సంస్కృతుల కు మాతృక భారతీయ సంస్కృతి, దేశ ప్రతిష్టను పెంచడమేనని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి పేర్కొన్నా రు. ఆదోనిలోని విక్టోరియాపేట మేదరగేరిలో వెలసిన శ్రీ మల్లాలమ్మ దేవస్థానంలో గత నాలుగు రోజులు జరుగుతున్న ధార్మిక, అధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం ముగిసాయి. ముందుగా దేవాలయంలో మహిళా భక్తులు కుంకుమార్చన వంటి అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీమద్రామాయణం మహా భారతం, భగవద్గీతలపై గీతాప్రచారకులు నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులనుఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు భీమిరెడ్డి, మల్లాలమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు తిరుమలేశ్, ఎంఎస్. రాజు, ఈరన్న, ఎం.బి. బాబు, రఘు, విజయ్, నరేష్, రామాంజనేయులు, తిమ్మప్ప, రాజు, ధర్మప్రచారకులు విశ్వహిందూ పరిషత్ మహిళా మండలి ప్రముఖులు రాధారెడ్డి, అరుణారెడ్డి, లలితమ్మ, లక్ష్మీ, అనుపమ్మ, నాగరత్నమ్మతోపాటు భక్తులు జయలక్ష్మీ, గీత, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి రూ.896 కోట్లు

### చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం 896 కోట్ల రూపాయలు కేటాయించిందని, బిసిల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెదేపా మహిళా విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ అన్నారు. శుక్రవారం కర్నూలులో చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్న బిసిలకు స్థానిక సంస్థల్లో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ, ఎంపిపి, జడ్పీ ఛైర్మన్ తదితర పదవులు అందేలా చేసిన ఘనత తెదేపాదేనన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలుగా కూడా బిసిలకు అవకాశం ఇస్తున్న ఏకైక పార్టీ తెదేపానే అని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్నా వందల కోట్ల రూపాయలు కేటాయించారని ఆమె చెప్పారు. బిసి సబ్‌ప్లాన్ ద్వారా బిసిల ఉపాధి మెరుగు పరుస్తూ ఆదరణ పథకాన్ని అమలు చేస్తున్న ఘనత తెదేపాదేనన్నారు. కార్యక్రమంలో కురువ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, బిసి సాధికార కమిటి జిల్లా అధ్యక్షుడు పిజి వెంకటేష్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణాజీరావు, టిడిపి నాయకులు, బిసి సంఘం నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో బి.సి దంపతులు

## వాసవీమాతకు పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి దంపతులు



అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం



**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలోని కొండాపేటలో గల ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరదేవిని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మలు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకొని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో బి.సి దంపతులు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఆలయ అర్చకులు నరేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి వచ్చిన మంత్రి బి.సి దంపతులకు ఆర్యవైశ్య సోదరులు ఘనస్వాగతం పలికి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున సి.ఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సి.ఎం పవన్ కళ్యాన్, కూటమి పెద్దలకు ఆర్యవైశ్య కుటుంబం తరపున ధన్యవాదాలను తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరించడంతోనే కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు సాధించడం సాధ్యమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం పెనుగొండ వెళ్లి వాసవీమాత అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం సంతోషకరమన్నారు. వాసవీమాత ఆశిస్సులతో రాష్ట్ర ప్రజలు, రైతులు, వ్యాపారులు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అద్యక్షుడు టంగుటూరి శీనయ్య, గాధంశెట్టి వేణుగోపాల్, శ్రీరామ వెంకట సుబ్రమణ్యం, జక్కా నాగరాజు, బండారు ప్రకాష్ , ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్ల మహిళా జిల్లా అద్యక్షురాలు బండారు లలిత, ఆర్యవైశ్యులు సోదరులు పాల్గొన్నారు.

## వాసవీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్యులు



ప్రత్యేక పూజలందుకుంటున్న శ్రీ వాసవీమాత

**అవుకుమేజర్,న్యూస్‌:** ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయిన వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారము ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు మేడం ఆంజనేయులు, యువజన సంఘం అద్యక్షుడు తాలేపల్లె నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే వాసవీమాతకు పంచామృతాభిషేకాలు, పూలాభిషేకాలు, కుంకుమార్చన, వాసవీమాత గీతోపదేశాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వాసవిమాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వాసవీమాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం వాసవీమాతకు పూజా కార్యక్రమము అనంతరం మహా మగళహారతితో కార్యక్రమాలు ముగిసినవి. ఈ వేడుకలలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని వాసవీమాతను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రెటరీ తళ్లం సుబ్బ నాగభూషనం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెండేకంటి సాయి ప్రసాద్, సన్నితి సుధాకర్, సన్నితి చంద్రుడు, సునీల్ కుమార్, బాబి, తాలేపల్లె నాగేష్, తాలేపల్లె జనార్ధన్ , యువజన సంఘం సభ్యులు పసుపల ప్రసాద్, రావూరి స్రసాద్, రావూరి రామయ్య, బచ్చు ప్రవీన్ కుమార్, తదితరులు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల మాత శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆత్మార్పణ దినోత్సవం







– ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** ఆర్యవై శ్యుల కులదైవం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు ఆత్మార్పణ గావించిన దినం పురస్కరించు కుని పట్టణంలోని పెద్దబండలో వెలసిన శ్రీవాసవీ కన్యకాపర మేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంతో పాటు నూనెపల్లెలో వెలసిన శ్రీవాసవీ మాత అమ్మవారికి పంచామృతా భిషేకాలు, శాంతిహోమం, మహాపూర్ణాహుతి, మహిళలచే ఉచిత సామూహిక కుంకుమార్చన, శ్రీవాసవీదేవి ఖడ్గమాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అష్టోత్తర నామార్చనలతో పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ప్రసాదం పంపిణీ చేశారు.

## ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



ప్రత్యేక అలంకారంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురష్కరించుకొని పట్టణంలోని శ్రీవాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను ఘనంగా ఆర్యవైశ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. అమ్మవారి దేవాలయానికి వచ్చిన తేదేపా నాయకులకు ఘనంగా స్వాగతం పలికి, మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డికి ఆర్యవైశ్యులు సత్కారం చేశారు. పూజా కార్యక్రమంలో భాగంగా మహిళలు పూజలో పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో లాలం సుధాకర్, జూటూరు శ్రీనివాసులు, బలస రాము, లాలం జనార్ధన్, తెదేపా నాయకులు శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలి :ఎమ్మెల్యే



అమ్మవారికి ప్రత్యేక పూజులు నిర్వహస్తున్న ఎమ్మెల్యే బుడ్డా



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతునన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** క్రీడలకు పుట్టినిళ్లు ఆత్మకూరని, ఈ ప్రాంతం నుంచి ఎంతో మంది క్రీడాకారులు ఉన్నతంగా ఎదిగేందుకు తన వంతు ప్రోత్సాన్ని అందించానని, క్రీడాకారులు ఉన్నతంగా ఎదగాలని, తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బుడ్డా అమ్మవారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజులు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలోని కెవికె స్టేడియంను స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ రవి నాయుడుతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యేకు కెవికె స్టేడియం తరుపున పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు పుట్టినిళ్ళైన ఆత్మకూరు నుంచి ఎంతో మంది క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, వారికి తనవంతు ప్రోత్సాహాన్ని అందించానని అన్నారు. యువత , విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రానిస్తే ఉజ్వల భవిషత్‌ను సొంత చేసుకోవచ్చున్నారు. ఉన్నత చదువులు చదివి ఎలాంటి ఉపాధి లేక చెడువ్యసనాలకు బానిసలవుతున్న యువత క్రీడలవైపు దృష్టి మల్లించి ప్రతిభ కనపరిస్తే తమ భవిషత్‌కు బంగారు బాటలు వేసుకోవచ్చున్నారు. క్రీడాకారులకు తానెప్పుడు అండగా ఉంటానని, వారి అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని అన్నారు. ఇది వరకే క్రీడాకారులను ప్రోత్సహించేందుకు శిక్షణతో పాటు టోర్నమెంట్‌లు నిర్వహించడం జరిగిందని, వాటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. కెవికె స్టేడియం అందించే క్రీడా శిక్షణ , సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోని మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెసికెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు, యుగంధర్ రెడ్డి, టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి, కెజి గోవిందరెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు వేణుగోపాల్, శివప్రసాద్‌రెడ్డి, కలిముల్లా, అబ్దుల్లాపురం బాష, షాబుద్దీన్, మల్లికార్జున రెడ్డి, రామ్మూర్తి, సుబ్బరాజు, ఇరగదింద్ల మురళీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడు హామీ మేరకే కర్నూలుకు హైకోర్టు బెంచ్

### టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కెఇ జగదీశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాశెట్టి శ్రీనివాసులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకే కర్నూలుకు త్వరలో హైకోర్టు బెంచ్ రానున్నదని టిడిపి లీగల్ సెల్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు కెఇ జగదీశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, ఇతర న్యాయవాదులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ వెనుకబాటు తనాన్ని దృష్టిలో ఉంచుకుని కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు ప్రజాగళం సభలో హామీ ఇచ్చారన్నారు. అలాగే యువగళం పాదయాత్రలో నారా లోకేష్, టి.జి.భర త్ కూడా హామీ ఇచ్చారన్నారు. వారిచ్చిన హామీ మేరకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు అడుగులు వేశారని, ఇందుకు గాను రాయలసీమ న్యాయవాదుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. హైకోర్టు బెంచ్‌పై కొందరు వైసీపీ నాయకులు చేతగాని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. విలేకరుల సమావేశంలో న్యాయవాదులు శ్రీనివాస్‌భట్, శ్రీహరి, హరినాధచౌదరి, మద్యేష్, గణేష్‌సింగ్, నాగముని పాల్గొన్నారు.



సూర్య



# కౌన్సిల్ సమావేశానికి ప్రతి కౌన్సిలర్ హాజరు కావాలి

**సమావేశాలకు రాని కౌన్సిలర్లకు నోటీసులు ఇవ్వండి**

**మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్..ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



**మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రజలందరికీ ఉపయోగపడే మున్సిపల్ సమావేశానికి ప్రతి ఒక కౌన్సిలర్ హాజరు కావాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ రామలింగారెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కౌన్సిలర్లు సమావేశాలకు హాజరు కావాలన్నారు.కౌన్సిలర్లకుఏమైనాసమస్యలు ఉంటేతమతో చెప్పుకుంటే సంబంధిత మంత్రులతో మాట్లాడి ప్రజలెవరు ఇబ్బందులు పడకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశాలకు హాజరు కానీ కౌన్సిలర్లకు నోటీసులు ఇవ్వాలని కమిషనర్ కిషోర్ ను ఆదేశించారు. టిడ్కో గృహాల్లో కూడా కొన్ని గృహాలు మిగిలి ఉన్నాయనివాటిని ప్రజలకు చేరవేసేలాగాచూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బీసీ కార్పొరేషన్ లోన్స్ ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని అర్హులైన వారు ఈ లోన్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పార్కు ఏర్పాటుతో పాటు డ్రైనేజీల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను చేపట్టే విషయమై ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. పట్టణంలో ఐదు రోజులపాటు జరిగే లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవాల సందర్భంగా స్వామి తెలుపులు ఉన్న వీధులలో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వామి వారి పల్లకి రాక విషయం గురించి అహోబిలం మఠం తమకు వినతిపత్రం ఇచ్చారన్నారు. పారు వేట సందర్భంగా ఏర్పాట్లు చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే పందుల, కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ఆత్మార్పణ దినోత్సవం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో శుక్రవారం అత్యంత వైభవంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. వేదపండితుల ఆద్వర్యంలో ఉదయం నుంచి పతాకావిష్కరణ,నవగ్రహ జపం, హెూమం,పూర్ణాహుతి,మహామంగళహారతి,పంచామృత అభిషేకాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు.అలాగే మండలంలోని ముత్యాలపాడు శ్రీ మత్కన్య కా పరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**అభిషేకం చేస్తున్న భక్తులు**

# మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేద్దాం

**-సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ..**

**-2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక ప్రణాళిక సిద్ధం ఎంపీడీఓ..**



**సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ. బొంతల మునెప్ప**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో శుక్రవారం ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పలు అభివృద్ధి పనులు, 2025-2026 ఆర్థిక సంవత్సరానికి అభివృద్ధి ప్రణాళిక గురించి చర్చించాలని సూచించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా రెండు కోట్ల వ్యయంతో సిసి. రోడ్లు, మినీ గోకులం షెడ్లు, హార్టికల్చర్ పండ్ల తోటలునిర్మించారన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు వ్యవస్యాభూముల రాకపోకలకు గ్రావెల్ రోడ్లు నిర్మించాలని ఏపీడి. అల్లిపిరాన్ తో ప్రతిపాదించారు. అనంతరం ఏపీడి. మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా ఫారంఫండ్, ఫీడర్ ఛానెల్, తో పాటు ఐదు ఎకరాల లోపు రైతులకు హార్టికల్చర్ లో భాగంగా ఉద్యనా తోటలకు పెద్దపీటా వేశామన్నారు. ఇందులో భాగంగా మండలంలో వలసల నివారణకు చర్యలు తీసుకుంటున్నమన్నారు. ప్రభుత్వఅభివృద్ధి పనులకు గ్రావెల్, ఇసుక రవాణాకు అనుమతించాలని పంచాయతీ రాజు ఏఈ కోరారు. అందుకు మైనింగ్ అధికారుల పోసిసర్ పాటించాలని ఎస్ఐ. తిమ్మారెడ్డి సూచించారు. మండల పరిధిలోని ఎత్తిపోతల పథకం నిర్వాహక ఐడిసి అధికారులు సమావేశంకు గైహాజరు తో ప్రజా ప్రతినిధులు ఇదే విషయాన్ని ఎంపీడీఓ దృష్టికి తెలిపారు. ఇలా ఆయా శాఖల అధికారులు శాఖపరమైన అభివృద్ధి పనులను తెలియజేశారు. వ్యవసాయంలో రైతులకు ఇప్పటి కప్పుడు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా సలహాలు సూచనలు, తగ్గు ముందస్తు జాగ్రత్తలు చేపి రైతులకు అవగాహన కలిపించమన్నారు. మండలానికి ఒక్క డ్రోన్ పంపు రావడం జరిగింది, అగ్రికల్చర్ విద్యను అభ్యసించిన వారికి ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి ప్రభత్వం ద్వారా సబ్సిడీ తో డ్రోన్ మిషన్ అందిస్తామన్నారు.ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు గైహాజరు కావడంతో ఎంపీడీఓ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ఇంచార్జితహసీల్దార్ పురుషోత్తమ్ముడు,ఎంపీడీఓ. రాణెమ్మ, ఏపీడి. అల్లిపిరాన్, ఎంపీపీ బొంతల మునెప్ప, ఎస్ఐ. తిమ్మారెడ్డి, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి, ఎస్ఓ. శ్రీనివాసులు, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మార్చి నెలాఖరి లోగా హౌసింగ్ ఇళ్లు పూర్తి చేయాలి

**ఇళ్లు నిర్మించి కోలేని లబ్ధిదారుల ఇళ్లను రద్దు చేస్తాం..**

**హౌసింగ్ డీఈ లాల్ కృష్ణ వెల్లడి**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం లోమంజూరు చేసినజగనన్న ఇళ్లను. లబ్ధిదారులు ఈనెల మార్చి ఆఖరిలోగా ఇళు నిర్మించికోవాలని లేని పక్షంలో ఇళ్లు రద్దు చేస్తామని మంత్రాలయం డివిజన్ హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లాల్ కృష్ణ లబ్ధిదారులను హెచ్చరించారు. శుక్రవారం పెద్దకడు బూరు మండల కేంద్రంలోని స్థానిక గ్రామ సచివాలయ నెంబరు - 1లోలబ్ధిదారుల సమావేశం ఎర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన ఇళ్లు లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు గ్రామంలో గత వైసిపి ప్రభుత్వంలో పేదలకుజగనన్న ఇళ్ల పథకం కింద 102మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అయన తెలిపారు.అయితే ఓకొక్క ఇంటినిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఓకొక్క ఇంటి నిర్మాణానికి గాను రూ1.80 లక్షలు ప్రభుత్వంమంజూరు చేసిందన్నారు.అందులోరూ1.80లక్షల్లోరూ1.50లక్షలు సంబందిత కాంట్రాక్టర్ కు మిగిలిన రూ30.00 వేలు రూపాయలు గ్రామీణా ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన చెప్పారు. కొంత మంది లబ్ధిదారులు ఎవరైతే ఇంటిబే స్ మట్టం వరకు ఇళ్లు నిర్మించి ఉన్న లబ్ధిదారునికి రూ 15.000వేలు లబ్ధిదారుల అంకౌంట్లో జమచేయడం జరిగిందని అయితే కొంతమందిబేస్ మట్టం వరకు నిర్మాణం చేపట్టి వదలి వేశారని తెలిపారు. ప్రస్తుతం ఇళ్ళు నిర్మించికో దలిచిన వారు ప్రస్తుతం రూ 15.000వేలు చెల్లిస్తే వేంటనే ప్రభుత్వం ఇళ్లు నిర్మాణం పనులు చేపడుతుందని లేని పక్షంలో ఇళ్లు రద్దు అవుతాయని. ఇప్పటికైనా లబ్ధిదారులు మార్చి నెలాఖరి లోగా ఇళ్లు నిర్మించి కోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల హౌసింగ్ ఏఈ. రంగన్న. హౌసింగ్ వర్క ఇన్స్పెక్టర్లు నాగన్న మాదేవి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రావణి. లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పత్తి జీన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

**దాదాపు రూ. కోటి వరకు నష్టం**





**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు సమీపంలో ఉన్న మురహరి పత్తి జీన్నింగ్ మిల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదం సంభవించన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. దీంతో ఒక్కసారిగా మంటలు పెద్ద ఎత్తున చేలారేగడంతో మిల్లులో పనిచేస్తున్న కార్మికులంతా బయటికి పరుగులు తీశారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.అయితే అప్పటికే సగభాగం పత్తి మొత్తం మంటల్లో కాలీ బూడిద అయిపోయింది. దింతో మిల్లు యజమాని మురహరి కోటి రూపాయలుకు పైగా నష్టపోయినట్లు తెలిపారు. ఈ ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లనే అగ్నిప్రమాదం జరిగిందని ఫైర్ అధికారులు తెలిపారు. ఇప్పుడు మాతంలో ఎవరికి ప్రాణ నష్టం జరగలేదు.

# విద్యుత్ షాక్‌తో కూలీ మృతి



**మృతి చెందిన బోయ బొగ్గురంగస్వామి**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన దినసరి కూలీ బోయ బొగ్గ రంగస్వామి(45) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. అందిన సమాచారం మేరకు గోనెగండ్లకు చెందిన బోగ్గు రంగస్వామి గత కొన్నేళ్లుగా విద్యుత్ కాంట్రాక్ట్ పనులలో దినసరి కూలీ గా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు. రంగస్వామికి భార్య లక్ష్మి, కుమారుడు, కూతురు ఉన్నారు. అయితే శుక్రవారం విద్యుత్ పనులలో బాగంగా కులుమాల గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మార్చెందుకు వెళ్లాడు. ట్రాన్స్ఫార్మర్ మర్చే సమయంలో ప్రమాదవశాత్తు రంగస్వామికి విద్యుత్ షాక్ తగలడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో అక్కడ ఉన్న తోటి కూలీ వారు హుటాహుటిన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. అయితే మర్గ మద్యంలో మృతి చెందాడు. దీంతో కోడుమూడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులచే మృతి చెందినట్లు దృవీకరించుకొన్నారు. ఈవిషయం పై సీఐ గాంగధర్ ను వివరణ కోరగా విద్యుత్ షాక్ తో రంగస్వామి అనే వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం వచ్చింది. అయితే మృతుని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయలేదు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**రాష్ట్ర స్పోర్ట్స్ ఆధారిటీ చైర్మెన్ రవినాయుడు కృషి**



**చైర్మన్ ను సన్మానించిన తాళ్లూరి రమేష్ నాయుడు**

**దొర్నిపాడు, మేజర్ న్యూస్ :** పాఠశాల అభివృద్ధికి నిధుల విషయంలో ప్రత్యేక కృషి చేస్తానని రాష్ట్ర స్పోర్ట్స్ ఆధారిటీ చైర్మన్ రవినాయుడు తెలిపారు శనివారం మండలంలోని భాగ్యనగరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను పర్యవేక్షించడం జరిగింది.ఇసందర్బంగా అయన మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధికి నిధులు తక్షణమే విడుదల చేయించడం జరుగుతుంది అని అయన అన్నారు అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని ఆయన అన్నారు పాఠశాలలో క్రీడా పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినిలను అభినందించారుఅనంతరం గ్రామ టిడిపి నాయకులు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తాళ్లూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో స్పోర్ట్స్ ఆధారిటీ చైర్మన్ ను ఘనంగా సన్మానించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి. పిడి శ్రీధర్. గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం 2.59 కోట్లు

(మొదటి పేజి తరువాయి)

యూకే ఫౌండ్స్ 45,ఆస్ట్రేలియా డాలర్లు 240,రష్యా రూబెల్స్ 30 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు,పర్యవేక్షకులు, సిబ్బంది,శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా భావించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రజలు అందరు పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా బావించాలని గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పలు వీదిల్లో పరసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు కాలువలో నిండిన చెత్తను. ముళ్ల పొదలను ట్రాక్టర్, జేసీబీ లతో తొలగించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టాలని అందుకు గ్రామాల ప్రజలు కూడా సహకరించాలని కోరారు. అంటు వ్యాదులు ప్రభల కుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరిస్తామన్నారు. అలాగే ఈ ఏడాది గ్రామ ప్రజలు మార్చి నెల లోపు ఇంటి పన్నులు, నీటి పన్ను, దుఖానాల లైసెన్సు పంచాయతీ కార్యాలయం కు చెల్లించాలని గ్రామస్థులను కోరారు. వందశాతం పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగా బాషా, అనిల్, సుబాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**



**కర్నూల్ నగరం, మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం వెంకటరమణ కాలనీ, వీనస్ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పలు పారిశుద్ధ్య సమస్యల ప్రదేశాలను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అంతకన్నా ముందు పాతబస్తీలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఖడక్‌పూర కాలనీల్లో పారిశుద్ధ్య పనులను, అలాగే వెంకటరమణ కాలనీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి పంప్‌హౌస్ నందు సిసి డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తొలి ప్రాధాన్యత మౌలిక వసతుల కల్పనకు ఇస్తున్నామని, ప్రజాప్రతినిధులు, ప్రజా ఫిర్యాదుల అభ్యర్థనల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుద్ధ్య పనులను నిర్వహించడానికి, ప్రజల సహకారం సైతం అవసరమన్నారు. రహదారులు, మురుగు కాలువల వంటి నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి, ఎంఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, ఏఈలు నాగజ్యోతి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్.డి.సి.ఐతో మరో ముందడుగు

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** తమఅత్యంత గొప్ప ఎడిషన్‌ను తాజా ఫ్యాషన్ టూర్ పేరిట ఎఫ్.డి.సి.ఐతో కలసి బ్లెండర్ ప్రైడ్ మరో ముందడుగువేసిందని చీఫ్ మార్కెటింగ్ అధికారి కార్తీక్ మొహీంద్ర తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ "దవన్ అండ్ ఓన్లీ" మార్గంగా మారడానికి మా కళను సహకారం చేసుకునే దిశలో మరొక సాహసోపేతమైన చర్యను సూచిస్తుందని అన్నారు. ఎఫ్.డి.సి.ఐతో కలిసి ప్రతి డిజైనర్, సెలబ్రిటీని తాము లోహరహితమైన రాజ్యాన్ని తయారు చేస్తామని.. సృజనాత్మ కళ యొక్క అద్భుతమైన కలయికను సృష్టించడానికి అనుభవం కలిసిపోతుందన్నారు.ఈ పర్యటన ప్రతి గమ్యాన్ని ఫ్యాషన్ భవిష్యత్తుకు అంతిమ ప్రమాణాన్ని నిర్దేశించే ఒక కొత్త మైలురాయిగా మారుస్తుందన్నారు.ఎఫ్.డి.సి.ఐ. చైర్మన్ సునీల్ సేథి మాట్లాడుతూ రెండు శక్తివంతమైన కేంద్రాలు ఒకేచోటకు తీసుకువచ్చి ఫ్యాషన్ టూర్‌తో అనుసంధానం చెంది నందుకు తమకెంతో ఉల్లాసంగా ఉందన్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మా నిబద్ధతను పెంచేందుకు దోహదపడుతుందన్నారు.

# ఉపాధిహామీ పనులను ఆకస్మిక తనిఖీ



**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనికన్నమడకల, బ్రాహ్మణపల్లి, తిప్పాయపల్లి, గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పూడికతీత పనులను సందర్శించి మస్టర్లను చెక్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి ఆమె పని ప్రదేశంలో పనిచేసే వారి పేర్లను మాస్టర్లో హాజరు వేసేలా మెట్లు చూడాలని పేర్కొన్నారు. వేసవికాలం సమీపిస్తుండడంతో ఎండ తీవ్రత మొదలవు తుందని కూలీలు ఉదయం 6 గంటలకు వచ్చి పదిన్నర గంటల వరకు పనిచేసుకొని వెళ్లాలని సూచించారు.రోజు కనీస వేతనం వచ్చేలా పనిచేయాలని కూలీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కుమారు సాయినాథ్ టీఏ లు మరియు ఆ గ్రామ పంచాయతీల క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు కల్పిస్తున్నాము.. వలసలు వెళ్ళొద్దు..



గంజహళ్లి గ్రామంలో కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామాలలో ఉపాధి పనులు కల్పిస్తున్నాము వలసలు వెళ్ల వద్దు ఉపాధి పనులకు కూలీలు తప్పని సరిగా పనులకు హాజరుకావాలని ఎంపీడీవో మణి మంజరి కోరారు. శుక్రవారం సాయంత్రం గంజహళ్లి గ్రామంలోని ఉపాధి కూలీలకుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. వలసలు వెళ్లితో అక్కడ జరిగే ఇబ్బందులను గురించి కూలీలకు వివరించారు. అక్కడ వచ్చే కూలీ డబ్బులే ఇక్కడ కూడా వస్తాయని వలసల వల్ల మీపిల్లల చదవు దెబ్బతింటుందని మీ పిల్లల భవిష్యత్ కోసమైనా ఆలోచించాలని కోరారు. అలాగే గ్రామాలలో ఉపాధిపనులు చేస్తే రోజుకు రూ.300 కూలీ వస్తుందని తెలిపారు. ఈవోఆర్డి అనంతశయనా, ఎపీవో మహుమ్మద్ బాషా, టీఏ ఉస్మాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బుగ్గరాముడు




మంత్రిని కలిసిన దృశ్యం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డిని నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నంద్యాల జిల్లా ప్రాధాన కార్యదర్శి ఫిరోజ్ ఆధ్వర్యంలో 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు మర్యాదపూర్వకంగా కలిశారు.

# పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకండి.. ఎమ్మెల్యే జయసూర్య

**తేదేపా పార్టీ వల్ల రైతు కల్లలో ఆనందం**
**ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాలను వినియోగించుకోవాలి**
**జిల్లాలో మొట్టమొదటి కేంద్రం మిడుతూరులోకొనుగోళ్ల కేంద్రం ప్రారంభం**



కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మిడుతూరు ,మేజర్ న్యూస్ :** మండలంలో ఉన్న ఆయా గ్రామాల రైతులు తాము పండించిన ప్రతి గింజలను ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తామని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మిడుతూరు మహిళా పొదుపు సమాక్యా కార్యాలయం వద్ద మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలోవ్యవసాయ అధికారులు తో మండల నాయకులతో కలసి నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించారు. యంత్రాలకు ప్రత్యేక పూజలు చేసి రైతులు ఎమ్మెల్యే నుసన్మానించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని మొదటి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజకుమారి గనియా మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మండలంలో ఖరీఫ్ లో 5903రబీ355 ఎకరాలను సాగు చేసినట్లు నాకు తెలిపారు.మార్కెట్ లో కందుల కొనుగోళ్ల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకారం అన్నారు. దింతో మండలంలో ఉన్న ఆయా గ్రామాలకు చెందిన రైతులు దళరులను నమ్మి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ద్వారా కొనుగోళ్ల చేపాడుతున్నామని అన్నారు. రైతుల దగ్గర దళారులు 6800కు కొనుగోలు చేస్తుందని ప్రభుత్వము దింతో రైతులకు మద్దతు ధర క్వాంటల్ కి 7550రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దింతో రైతులు ముందుగా జల్లెడ పట్టి సరుకు ను శుభ్రపరచుకొని కందులు తీసుకురావాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం హరినాథ్ రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ మండల అధికారులు ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో దశరథ రామయ్య ఏవో పిరు నాయక్ సోమ సుందర్ రెడ్డి, సర్పంచ్ జయ లక్ష్మమ్మ గుండం సర్వోత్తమ్ రెడ్డి సుధాకర్ రెడ్డి, సంపంగి రవీంద్రబాబు జయరాముడు,సుధాకర్ యాదవ్ ఇదురుస్, శెషిరెడ్డి,యారబమ్ ప్రమోద్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు గోకారి దేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, చాకర్ వలి రైతులు అధికారులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకోండి



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ రుణా లకు అర్హులైన బ్రాహ్మణ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డి.ఎల్.ఓ కరణం గురు రాఘవేంద్ర ఒక ప్రకటనలో కోరారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో లబ్దిదారులను ఎంపిక చేసి రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. ఏపీ. ఓబి, ఎంఎం.ఎస్, వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేయుటకు ఆఖరి తేదీ ఫిబ్రవరి 7 అని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి బ్రాహ్మణ కార్పొరేషన్ రుణాలు ఇస్తారని ఈ బిసి ద్వారా జిల్లాలో 74 మందికి ఇస్తారని తెలిపారు. వార్షిక ఆదాయం మూడు లక్షల లోపల ఉన్నవారు ఈ బీసీలుగా పరిగణిస్తారని ఆ మేరకు తహశీల్దార్ నుండి ఈ బీసీ సర్టిఫికేట్ పొందవచ్చునని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ఇందు వెంట జత చేయవలసి ఉంటుందని తెలిపారు వెబ్సైట్లో నమోదు చేసిన తర్వాత దరఖాస్తును ప్రింటింగ్ చేసుకొని సంబంధిత సచివాలయంలో ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించి మార్చిలో సబ్సిడీని బ్యాంకులోన్ కు జత చేసి ఇస్తారని అందువలన త్వరిత గతిన అవసరమైన సర్టిఫికెట్లను పొంది దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# 5న ఫీజు పోరుపై వైసిపి ఆందోళన..గోడపత్రిక విడుదల



**కల్లూరు ,మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 5న వైయస్సార్సీపి ఫీజుపోరు పై ఆందోళన చేస్తున్నామని ఆ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు లోని తన నివాసంలో కార్పొరేటర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఫీజు పోరు గోడ పత్రికను నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈసందర్భంగాకాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై నిరసనగా "ఫిబ్రవరి 5న" విద్యార్థులు విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి నంద్యాలోని ఉదయానంద హోటల్ దగ్గర నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి నంద్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తామన్నారు ఈ కార్యక్రమానికి ప్రతి విద్యార్థి, విద్యార్థి తల్లిదండ్రులు వైఎస్సార్ సీపీ నాయకులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు మరియు వైఎస్ఆర్సిపి అనుబంధం విభాగాల జిల్లా మరియు మండల అధ్యక్షులు మరియువైయస్సార్సీపీకార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానంలో శుక్రవారం ఆత్మార్పణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మూల మూర్తి వాసవిమాతను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హాజరయ్యారు. ఎమ్మెల్యే రాకతో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆలయంలో కొలువుదీరిన శ్రీ వాసవి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణంలో జరుగు తున్న హెూమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరి, ఉపాధ్యక్షులు శివచరణ్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# పెద్దకడుబూరు హౌసింగ్ ఏఈ గా నాగన్న



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఇటీవల పెద్దకడుబూరు మండల హౌసింగ్ వర్క ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న నాగన్నను రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి పెద్దకడుబూరు మండల హౌసింగ్ ఇన్చార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ గా నియమించడం జరిగిందని మంత్రాలయం హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లాల్ కృష్ణ శుక్రవారం విలేకరుల కు తెలిపారు. అలాగే ఈయన మండల హౌసింగ్ ఏఈగా స్థానిక హౌసింగ్ కార్యాలయం నందు పదవి భాద్యతలు స్వీకరించారని అయన తెలిపారు. ఇక్కడ మండలహౌసింగ్ఏఈగా పని చేస్తున్న రంగన్నను హౌసింగ్ గోడను కుమార్చనట్లుఆయన చెప్పారు. మండల వర్క ఇన్స్పెక్టర్లు నాగన్న. మాధవి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం | 1 ఫిబ్రవరి 2025

# డిబేట్‌కి మేము సిద్ధం.. దమ్ముంటే మీరు రెడీగా ఉండండి

● ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ అఖిల ప్రియ**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వైకాపా నాయకులు మాట్లాడిన మాటలపై శనివారం డిబేట్ కి మేము సిద్ధమని.. దమ్ముంటే మీరు రెడీగా ఉం డాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సవాలు విసిరారు.. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు జరిగాయి అంటూ ఆరోపిస్తున్న వారు వాటిని ఆధారాలతో సహా నిరూపించాలన్నారు. మీరు ఏదైనా ఆధారాలతో డెబిట్ కు రెడీగా ఉండండి .. మీ ఇంటి దగ్గరే డెబిట్ కి మేము సిద్ధమని తాలుకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డికి సవాలు విసిరారు. వైసిపి నాయకులు టిడిపి ప్రభుత్వం రావడంతో ఏం చేయాలో అర్థం కాక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి, వాటిలో ఎన్ని చేశారో కూడా వైకాపా నాయకులకు అవగాహన లేదని, వైసిపి నాయకులు నిద్రపోయి కళ్ళు మూసు కొని మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలం లోనే సూపర్ సిక్స్ లోని హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తు న్నామని, ముఖ్యంగా పెన్షన్లు గతంలో కంటే పెంచి ఇచ్చారన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవన్నీ వైసిపి నాయకులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. వైసిపి నాయకులు కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కు అలవాటు పడ్డారని, ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పినా అది అబద్ధమే అవుతుంది తప్ప నిజం అవ్వదన్నారు. అర్హతను మరిచి మాట్లాడితే ఊరుకోమని, టిడిపి పార్టీలో ఇంకా క్రమశిక్షణ ఉంది కాబట్టే మీరు మాట్లాడగలుగుతు న్నారన్నారు.లోకేష్ గత ప్రభుత్వానికి మనకు తేడా ఉండాలని చెప్పడం జరిగిందని, యువత మంచిదారిలో నడవాలి, ఉద్యోగా లు, పరిశ్రమలు రావాలని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తున్నారన్నారు. విదేశీ విద్య పేరుతో గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ఎంత మంది విద్యార్థులను విదేశాలకు పంపించారన్నారు. వైసిపి నాయకులు కేవలం కక్ష సాధింపు రాజకీయాలు మాత్రమే చేశారు తప్ప ఎక్కడ ఒక అభివృద్ధి కూడా చెయ్యలేదని విమర్శించారు. లోకేష్ చేసిన యువ గళం పాదయాత్రలో చాలా ఇబ్బందులు పెట్టారని, అందుకే ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలు మీరు ప్రతిపక్షానికి కూడా పనికిరానివారని పక్కన పెట్టేశారని ఎద్దేవా చేశారు.. ఈ సమావేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, జనసేన సమన్వయకర్త మైలేరు మల్లయ్య తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమన్వయంతో పని చేయాలి



● నాణ్యమైన పౌష్టికాహారం అందించేలా చర్యలు చేపట్టండి

● మహిళా, శిశు అభివృద్ధి, వికలాంగుల శాఖ కార్యదర్శి సూర్యకుమారి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** బాల్య వివాహాల నిర్మూలనతో సమా జాన్ని కాపాడుకోవాలని, అందుకుగాను అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు, మండల తహశీల్దార్లు, విద్య, వైద్య, పోలీస్ అధికారులతో అలాగే ఐసిడిఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఐసిడిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సేవా సంస్థలు సమిష్టిగా పని చేస్తేనే సాధ్యమవుతుందని, వివాహాలను పెళ్లి పీటల మీద ఆపడం కాకుండా అంత వరకు రాకుండానే చూడాలన్నారు. ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలని, వారికి కావలసిన నైపుణ్యాలను నేర్పించి మనో ధైర్యాన్ని నింపాలని కోరారు. 18 సంవత్సరాల లోపు బాలికలను వేధిస్తే ఫోక్సో కేసు నమోదై అబ్బాయిల జీవితాలు నాశనమయ్యే అవకాశం ఉంటుం దన్నారు. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో 746 బాల్య వివాహాలను ఆపామన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు మంచి పోషకాలను అందిస్తున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేం దుకు కృషి చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 64 బాల్య వివాహాలను ఆపా మన్నారు. కర్నాటక సరిహద్దుల్లోని ఆదోని, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, మంత్రాలయం, సి.బెళగల్ మండలాలను హైరిస్క్ మండలాలుగా గుర్తించామని, ఎక్కువగా బాల్య వివాహాలు ఇక్కడే జరుగుతున్నా యన్నారు. ఐసిడిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సరాసరి కన్నా ఎక్కువ శాతం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 37 శాతం బాల్య వివాహాలు నమోదు అవుతున్నాయన్నారు. వీటి నిర్మూలను కృషి చేయాలని కోరారు. మండలాల వారీగా అంగన్ వాడీ కేంద్రాలలో సమస్యలు, పురోగతిపై సమీక్షించారు. అలాగే కిషోర బాలిక స్వేచ్ఛకు సంబందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ హుసేన్‌పీరా, ఐసిడిఎస్ ఆర్జేడీ రోహిణి, యూనిసెఫ్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఐసిడిఎస్ పిడి నిర్మల, జడ్పీసీఈఓ నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సహకార వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి



**పంట రుణాల చెక్కులను పంపిణీ చేస్తున్న కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అంతర్జాతీయ సహకార సంవత్సరంలో చేపట్టాల్సిన అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, పర్యావరణ అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్య సమితి అధికారికంగా 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారి లక్ష్యాలు నిర్ధేశించిందన్నారు. ఈమేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ క మిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీ సహకార సంవ త్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించ డంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయ న్నారు. జనవరి మాసంలో సహకార విలువ లను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయ వంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఒక నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అంశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పశుసంవర్ధకం, వ్యవసాయం, పంచాయ తీరాజ్, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, సహకార బ్యాంకులు, జిల్లా పరిషత్, సివిల్ సప్లైస్ తదితర శాఖలు సహకార సంఘాల అభివృద్ధికి దోహదపడేలా కృషి చేయాలన్నారు. అనంతరం కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ద్వారా 5మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.3లక్షలు చొప్పున పంట రుణాలు చెక్కులను జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ అందజేశారు.

# నిజాన్ని నిగ్గుతేల్చండి : ఆర్ఐఓ

◆బాధితులు ఫిర్యాదు చేస్తే కేసును ఛేదిస్తాం : పోలీసులు




**కర్నూలు క్రైమ్ మేజర్ న్యూస్ :** తాండ్రపాడులోని ఎస్ఆర్ కాలేజీలో జరిగిన సంఘనపై నిజాన్ని నిగ్గుతేల్చాలి ఆర్ఐఓ గురువయ్య శెట్టి శుక్రవారం తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఎస్ఆర్ కాలేజీలో సెకెండ్ ఇయర్ బైపీసీ చదువుతున్న విద్యార్థినిపై జరిగిన ధుచ్చర్యపై పోలీసులు సమగ్రవిచారణ చేసి కాలేజీ యాజమన్యం,బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్ఐఓ తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేయడం తాను చేయాల్సిన పనిని పోలీసులకు అంట కట్టేప్రయత్నమే అని తెలుస్తుంది.కాలేజీ యాజమాన్యంపై విద్యార్థినికి న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టంలో తప్పించుకొనే ప్రయత్నం ఆర్ఐఓ కోనసాగిస్తున్నాడనది నగ్నసత్యం. కాలేజీలో ఇంత జరుగుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని వారి కాలేజీ మూపించేందుకు ప్రయత్నం ఆర్ఐఓ చేయకుండావిద్యార్థితిని జడ కత్తెరించి, చేతికి గాయం చేసి నిమ్మకాయలు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాధులో ఆర్ఐఓ తెలుపడంతో పాటు హస్టల్‌లో సరైన వెలుతురు లేదని, వరండాలో సీసీకెమెరాలు లేవని, వార్డెన్ నిరంతం పర్యవేక్షన లేదని, యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తునదని అందుకే ఇలాంటి సంఘనలు పునరావుతం అవుతున్నాయని తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉన్నది. తాను చేయాల్సి పనిని ఆర్ఐఓ పోలీసులకు అంటకట్టండం సోచనీయంమని విద్యార్థి సంఘాలు ఆందోళనకు సిద్ధం అవుతున్నాయి. ఈ విషమై తాలుకా సీఐ శ్రీధర్‌ను ప్రశ్నించగా బాధితులుకాని, వారి తల్లితండ్రులు గాని ఫిర్యాదు చేస్తే కేసును చేధించి బాధితులకు న్యాయం చేస్తామని అంత వరకు మేమేఏమి చేయలేమని విద్యాశాఖ అధికారులు చేయలేని పనిని చేయడం మాకు సాధ్యం కాదని సీఐ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి ష్టిసారించి ఎస్ఆర్ కాలేజీలో జరుగుతున్న ఆగయిత్యాలపై పూర్తి నివేధిక ఇవ్వాలని బాధితులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రైవేటు ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి బి.సి



**బనగానపల్లెమేజర్,న్యూస్:** నం ద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ ప్రవేటు ఆసుపత్రి ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ప్రా రంభించారు. ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ కుమారుడు ఫిరోజ్ హాజరై జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆర్థోపెడిక్‌ను ప్రారంభించడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కీలవమైన ఆర్థోపెడిక్ సర్జరీలకు హైదరాబాద్, చెన్నై, బెంగులూరు వంటి ప్రాంతాలకు వెళ్లవలిసి వచ్చేదని అలాంటి సేవలను సైతం నంద్యాలలో ఏర్పాటు చేసిన డాక్టర్లకు కృతజ్ఞతలను తెలియజేశారు.

# బీసీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన బీసీ కులాలకు చెందిన వారు 2024 -25 సంవత్సరానికి బీసీ కార్పోరేషన్ ద్వారా వివిధ పథకాలకు లబ్ధిదారులు సబ్సిడీ పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోవెలకుంట్ల ఎంపీడీవో వర ప్రసాదరావు తెలిపారు. మండలంలోని లబ్ధిదారులు జనవరి 7వ తేదీలోపల దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# మాజీ సైనికుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా



**దౌలత్ ఖాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ కుటుంబాన్ని వైసీపీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి పరామర్శించారు. శుక్రవారం శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు కుటుంబ సభ్యులతో మాట్లాడి దౌలత్ ఖాన్ మృతి ఎంతో బాధాకరమని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని శిల్పా రవి హామీ ఇచ్చారు. అధైర్యపడవద్దని ఎల్లవేలలా మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పురంధర్‌కుమార్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్, జిల్లా సెక్రటరీ సోమశేఖర్‌రెడ్డి, శివనాగిరెడ్డి, కౌన్సిలర్లు సలాం భాష, సమ్మద్, తదితరులు పాల్గొన్నారు.